క్లుప్తంగా

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి



గోపాల్‌ను సత్కరిస్తున్న శ్రావణి, నాయకులు

జగిత్యాల: కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నూతనంగా పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన రంగు గోపాల్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, రాజేందర్, పవన్‌సింగ్, సత్యం, మమత, శంకర్, భానుప్రియ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

మున్సిపల్ భవనాన్ని నాణ్యతతో నిర్మించాలి



పనులు పరిశీలిస్తున్న కల్లెడ సునీత

రాయికల్: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవనాన్ని నాణ్యతతో నిర్మించాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ కల్లెడ సునీత కోరారు. సోమవారం మున్సిపల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతగా పనిచేయడం లేదని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఏఈకి సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, ఆశన్న, సంజీవ్, సతీశ్, శంకరయ్య, లక్ష్మీకాంతం, ఎల్లాగౌడ్, కిశోర్, గోపి, రవి పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాయికల్: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాలలో జరిగిన చిత్రలేఖనం పోటీల్లో రాయికల్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అపిని రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థినిని సోమవారం హెచ్‌ఎం శ్రీపతి రాఘవులు, ఉపాధ్యాయులు పొన్నం రమేశ్, రవీందర్, మల్లేశం, గంగజమున, సత్యనారాయణ, వనజ, జ్యోతి, నాగరాజు, పీఈటీ సుజాత అభినందించారు.

ఎస్సారెస్పీ నీటితో కుంటలు నింపాలి



ఏఈకి వినతిపత్రం ఇస్తున్న ఎంపీపీ

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్‌లో జొన్నకుంట, పోచమ్మకుంటలను ఎస్సారెస్పీ నీటితో నింపాలని నింపాలని ఏఈ సుకన్యకు ఎంపీపీ జాజాల భీమేశ్వరి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ కుంటలో నీళ్ల లేక భూగర్భజలాలు అడుగంటుతున్నాయని, ఎండలు ముదురుతున్నందునా పశువులకు తాగేందుకు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే ఎస్సారెస్పీ కెనాల్ నుంచి, ప్రత్యేక పైప్‌లైన్లతో కుంటలు నింపాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



రికార్డులు పరిశీలిస్తున్న సీడీపీవో నర్సింగారాణి

పెగడపల్లి: అంగన్‌వాడీ కేంద్రాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో నర్సింగారాణి కోరారు. మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం సందర్శించి కేంద్రాల్లోని సరుకుల నిలవలు, చిన్నారులు, లబ్ధిదారుల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ చేసి ఆటపాటలతో విద్యా బోధన చేస్తున్నామని తమ పిల్లలను కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను ఆమె కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మహేశ్వరి, సుభద్ర, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ జయంతి

కోరుట్ల/మెట్‌పల్లిరూరల్/మల్లాపూర్/రాయికల్/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్/గొల్లపల్లి/మల్యాల: జిల్లా వ్యాప్తంగా మార్కండేయ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీ సంఘం నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కోరుట్ల పట్టణంలో పద్మశాలీ మార్కండేయ శోభాయాత్ర చేపట్టారు. సారంగాపూర్ మండలం అర్పపల్లిలో భోగ శ్రావణి ప్రత్యేక పూజలు చేశారు. మల్యాలలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు బండారి అశోక్ ఆధ్వర్యంలో అఖండ లింగాష్టక పఠనం చేశారు.



కోరుట్లలో జెండా వందనం చేస్తున్న నాయకులు



అల్లీపూర్‌లో జయంతి వేడుకల్లో నాయకులు



అర్పపల్లిలో పూజలు చేస్తున్న భోగ శ్రావణి



గొల్లపల్లిలో పూజలు చేస్తున్న నాయకులు



మల్లాపూర్‌లో..



మల్యాలలో అఖండ లింగాష్టక పఠనంలో భక్తులు

వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కోరుట్ల రూరల్: మండలంలోని జోగిన్‌పెల్లిలో శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం, అంకురారోపణ, అఖండ దీపారాధన నిర్వహించారు. మంగళవారం ధ్వజారోహణం, బుధవారం కల్యాణోత్సవం, జాతర, నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

అయోధ్యకు తరలిన భక్తులు



ధర్మపురి: పట్టణానికి చెందిన పలువురు భక్తులు అయోధ్యలోని బాల రాముని దర్శనం కోసం సోమవారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా భక్తులకు నాయకులు బండారి లక్ష్మణ్, గాజు భాస్కర్, లవన్‌కుమార్ తదితరులు పూల మాలలేసి జెండా ఊపి సాగనంపారు.

చెత్తాచెదారం తొలగించరూ..?



చెత్త, ముళ్ల పొదలు ఉన్న ప్రదేశం



ఇళ్ల పక్కన ఖాళీ స్థలాల్లో పెరిగిన ముళ్ల పొదలు

కోరుట్లటౌన్: ఖాళీ స్థలాల్లో పెరిగిన ముళ్ల పొదలు, చెత్త పడేయడంతో సమీప కాలనీలో నివసిస్తున్న ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని 8వ వార్డు పరిధిలో జాతీయ రహదారి వెంబడి రాఘవేంద్ర రైస్ మిల్ సందులో ఇళ్ల పరిసరాల్లో ఉన్నవారు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. కాలనీలో చుట్టూ ఉన్న ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా లేక దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్త చేస్తున్నారు. ఖాళీ ప్రదేశాల్లో ముళ్ల పొదల్లు, చెత్త పేరుక పోవడంతో దోమలు పెరిగి విష జ్వరాలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఖాళీ స్థలాలు పరిశుభ్రంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం



కేంద్ర పథకాలను వివరిస్తున్న నాయకులు

మెట్‌పల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధిక సీట్లు గెలిచి మరోమారు కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గావ్ చలో బస్తీ చలో అభియాన్‌లో భాగంగా సోమవారం మెట్‌పల్లి పట్టణంలోని 18వ వార్డులో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ వచ్చాక పేద ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరిందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రమేశ్, బూత్ అధ్యక్షురాలు మీనా, నాయకులు ప్రదీప్,అనిల్,సాయిప్రసాద్,శంకరయ్య,శ్రీరాములు,వెంటేశ్ పాల్గొన్నారు.

త్వరలోనే లక్ష్యం నెరువేరుతుంది



నియామక పత్రాలు అందిస్తున్న జిల్లా నాయకులు

బుగ్గారం: ఎస్సీ రిజర్వేషన్ల ప్రక్రియ త్వరలోనే సాకారం కాబోతుందని ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరికెల్ల సతీశ్ అన్నారు. ఎంఆర్‌పీఎస్ నూతన మండల కమిటీని సోమవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడి కుంటాల నాగరాజు,అధికార ప్రతినిధిగా దూడ నరేందర్,ప్రధాన కార్యదర్శిగా గజ్జెల రాజు,ఉపాధ్యక్షుడుగా దూడ కిరణ్,కార్యదర్శిగా న్యాతరి స్వామిదాస్‌లను ఎన్నుకున్నారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు గగనాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారథ్యంలో త్వరలో వర్గీకరణ సాకారమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు దూమాల గంగారాం,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నరుగు శ్రీనివాస్,నాయకులు బెజ్జంకి సతీష్,శ్రీనివాస్,రాయిల్ల రవికుమార్,కలమడుగు రాము, తదితరులు పాల్గొన్నారు.

బోధనాభ్యాసన నైపుణ్యాలు పెంచుకోవాలి



మాట్లాడుతున్న స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం చంద్రమోహన్‌రెడ్డి

మల్లాపూర్:ఉపాధ్యాయులు కృత్యాధార బోధన అభ్యాసన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని మండల నోడల్ అధికారి కే.దామోదర్‌రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాస్ అన్నారు. మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత కోసం చేపడుతున్న లక్ష్య కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి వారి ప్రోత్సాహాన్ని పొందాలన్నారు. ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు నూతన విధానాలతో శిక్షణలిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ,అభ్యాస దీపికలు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోందన్నారు. సమావేశంలో ఆర్పీ, సీఆర్పీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'తొలిమెట్టు'పై ఉపాధ్యాయులు దృష్టిసారించాలి

కథలాపూర్: తొలిమెట్టుపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని మండల నోడల్ ఆఫీసర్ లోకిని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అంబారిపేట జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం తొలిమెట్టు కార్యక్రమంపై ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రతీ విద్యార్థి తెలుగు, ఇంగ్లిష్, గణితం సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్లు అశోక్, హన్మాండ్లు, గణేశ్ పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ



పనులు ప్రారంభిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండలో రూ. 11 లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు గ్రామప్రత్యేకాధికారి, తహసీల్దార్ ప్రసాద్ సోమవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎర్దండిలో రూ. 7 లక్షలతో , కొజన్ కొత్తూర్ లో రూ. 7 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లకు ఆయా గ్రామాల నాయకులు భూమ పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీల ఫోరం పానకంటి వెంకట్, పంచాయతీ కార్యదర్శి రాకేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, బొరిగం రాజు, నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరు

కోరుట్ల: నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 3 కోట్ల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సోమవారం తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలానికి రూ. 72 లక్షలు, మల్లాపూర్‌కు రూ. 97 లక్షలు, కోరుట్ల మండలానికి రూ. 62 లక్షలు, మెట్‌పల్లి మండలానికి రూ. 69 లక్షలు మంజూరైనట్లు కృష్ణారావు పేర్కొన్నారు. నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.

కట్కాపూర్‌లో డీఈవో విచారణ

రాయికల్: మండలంలోని కట్కాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల వద్ద నుంచి నెల నెలా రూ.700 ఫీజు వసూలు చేస్తున్నారని సోమవారం ఓ విద్యార్థి తల్లి కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా డీఈవో జగన్మోహన్‌రెడ్డి పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. ఆయన వెంట ఎంఈవో గంగాధర్ ఉన్నారు.

జాంబవంత్ మాదిగ సంఘం అధ్యక్షుడిగా నర్సయ్య



నర్సయ్య

కోరుట్ల: పట్టణంలోని జాంబవంత్ మాదిగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మారంపెల్లి నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా బొల్లె గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా బొల్లె వినోద్ కుమార్, కోశాధికారిగా వంక నర్సయ్య, సహాయ కార్యదర్శిగా తాళ్లపెల్లి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బలవంతుల గంగానర్సయ్య, వంక గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన సభ్యులు

పెగడపల్లి: ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా కుసుమ శంకర్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని సంఘం భవనంలో సోమవారం కార్యవర్గంను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గాజుల గంగాధర్ (నందగిరి), కోశాధికారిగా కుంటాల శ్రీనివాస్ (నంచర్ల) ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన సభ్యులకు ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

పీఈటీకి సన్మానం

మల్లాపూర్: కరీంనగర్ ఉమ్మడి జిల్లా టీం రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికావడంలో పీఈటీ సంతోష్ శిక్షణే కీలకమని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎనుగందుల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి జక్కుల నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని సాతారం ప్రాథమిక పాఠశాలలో గుండంపల్లి పీఈటీ సంతోష్‌ను సన్మానించారు. రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరానికి కన్వీనర్‌గా పీఈటీ సంతోష్ శిక్షణనివ్వడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్రబాధ్యులు శ్రీనివాస్, చంద్రప్రకాష్, రాజిరెడ్డి, హెచ్‌ఎం శ్రీహరి పాల్గొన్నారు.

చెత్త తొలగించిన అధికారులు

ఇబ్రహీంపట్నం: ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని వర్షకొండలో పాఠశాలలు, బస్‌స్టాండ్, గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రసాద్, కార్యదర్శి రాకేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

జగిత్యాల: ట్రేడ్ లైసెన్స్ ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అనిల్‌బాబు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పలు హోటల్స్, షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్న దృష్ట్యా ప్లాస్టిక్‌ను వినియోగించరాదని, నిర్వాహకులు పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, లత, శ్రీకాంత్ ఉన్నారు.

చెరువును ఆక్రమించిన వ్యక్తిపై కేసు నమోదు

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ ఊర చెరువులో మట్టిపోసి చదును చేసి ఆక్రమించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సదాకర్ తెలిపారు. లక్ష్మీపూర్‌లోని ఊర చెరువును గిద్దె శంకర్ అనే వ్యక్తి చెరువు ముంపు ప్రాంతంలో మట్టి పోసి చదును చేసి ఆక్రమించాడు. దీంతో చిన్ననీటి పారుదల శాఖ సబ్ డివిజన్ ఏఈ ఏహెచ్.ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ధర్మపురి: పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయని, వాటిని అరికట్టాలని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్‌కు సోమవారం పలువురు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని 7వ వార్డులో వక్ఫ్‌బోర్డు స్థలంలో విచ్చల విడిగా గోవధ, గంజాయి సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు. కాలనీ అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో హిందు బంధువులున్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు

మల్యాల: మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా అబ్దుల్ రహీం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఎస్సైగా పనిచేసిన అశోక్ బదిలీపై వెళ్లగా జగిత్యాల టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ రహీం ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మల్లాపూర్ ఎస్సై..

మల్లాపూర్: మండల సబ్ ఇన్‌స్పెక్టర్(ఎస్సై)గా పబ్బ కిరణ్‌కుమార్ సోమవారం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన నవీన్‌కుమార్ కథలాపూర్‌కు బదిలీ కాగా, కథలాపూర్‌లో పనిచేస్తున్న కిరణ్‌కుమార్ మల్లాపూర్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరు సహకరించాలని కోరారు.

కథలాపూర్: మండల ఎస్సైగా నవీన్‌కుమార్ సోమవారం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై కిరణ్‌కుమార్ మల్లాపూర్‌కు బదిలీ అయ్యారు. మల్లాపూర్‌లో పనిచేసిన ఎస్సై నవీన్‌కుమార్ కథలాపూర్‌కు బదిలీపై వచ్చారు.

పెగడపల్లి ఎస్సై..

పెగడపల్లి: మండల ఎస్సైగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన సతీశ్ గొల్లపల్లికి బదిలీ కాగా, ఆయన స్థానంలో ధర్మపురి ఎస్సైగా ఉన్న రామకృష్ణ పెగడపల్లికి బదిలీపై వచ్చి సోమవారం విధుల్లో చేరారు. పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బుగ్గారం:మండల ఎస్సైగా ఎం.శ్రీధర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎస్సైగా ఉన్న సందీప్ కొడిమ్యాలకు బదిలీ కాగా ఇప్పటి వరకు డీఎస్‌బీలో బాధ్యతలు నిర్వహించిన శ్రీధర్‌రెడ్డి బదిలీపై వచ్చారు.

వెల్గటూర్: మండల ఎస్సైగా ఆర్ ఉమాసాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన ఎస్సైగా కొక్కుల శ్వేతను కోరుట్ల–2 స్టేషన్‌కు బదిలీ చేయగా, ఆమె స్థానంలో ఆర్ ఉమాసాగర్ ఇబ్రహీంపట్నం నుంచి వెల్గటూర్‌కు బదిలీపై వచ్చారు. శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని కోరారు.


ఇద్దరు ఎస్సైలు బదిలీ

జగిత్యాలక్రైం: జిల్లాలో ఇద్దరు ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెల్గటూర్ ఎస్సైగా పనిచేస్తున్న అనిల్‌ను ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం ఎస్సైగా పనిచేస్తున్న ఆర్.ఉమాసాగర్‌ను వెల్గటూర్‌కు బదిలీ చేశారు. జిల్లాలో ఒకే సబ్ డివిజన్‌లో మూడేళ్లు పనిచేసిన ఎస్సైలను బదిలీ చేయాలనే నిబంధన ఉండటంతో మరికొంత మంది ఎస్సైలు కూడా బదిలీ అయ్యే అవకాశాలున్నాయి.

జిల్లాలో పాతుకుపోతున్న అధికారి

జగిత్యాలరూరల్: వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని చాలా కాలంగా జిల్లాలో పాతుకుపోతున్న ఎంపీడీవోలను, తహసీల్దార్లను, జెడ్పీ సీఈవోలను, డీపీవోలను బదిలీ చేస్తున్నారు. కానీ జగిత్యాల జిల్లాలో ఓ ఎంపీడీవో స్థాయి అధికారి గత 10 ఏళ్లుగా ఇక్కడే ఉంటూ జిల్లాస్థాయి బాధ్యతలు చేపడుతున్నారు. గతంలో ఎంపీడీవో స్థాయి అధికారిగా ఉంటూ పలు శాఖలకు జిల్లా శాఖ అధికారిగా బాధ్యతలు నెరవేర్చారు. ప్రస్తుతం ఓ శాఖ జిల్లా అధికారిగా కొనసాగుతున్న అధికారిని సోమవారం జరిగిన బదిలీల్లో ఆయనకు బదిలీ కాకపోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఆ అధికారి ఎన్నికల సమన్వయాధికారిగా బాధ్యతలు చూస్తుండటం గమనార్హం.

సాహితీ సేవకు పీవీ మాటలే స్ఫూర్తి



విద్యార్థి నాయకుడిగా పీవీతో కలిసి ఫొటో దిగిన నర్సింహారెడ్డి(ఫైల్)

మల్యాల: విద్యార్థి నాయకుడిగా, పీవీ నర్సింహారావుతో తన అనుబంధం సాహితీ సేవకు మరింత ప్రోత్సాహం అందించిందని, సామాన్యులకు వేదాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు దోహదపడిందని రచయిత వేదాల నర్సింహారెడ్డి అన్నారు. పీవీ నర్సింహారావుకు భారతరత్న ప్రకటించిన సందర్భంగా పీవీతో తన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఎస్ఆర్ఆర్ కళాశాలలో విద్యార్థి నాయకుడిగా పీవీతో పరిచయం ఏర్పడిందని, తెలంగాణ హైస్కూల్ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేసి, ఆ సంఘానికి కార్యదర్శిగా ఎస్ఆర్ఆర్ కళాశాలలో పీవీ నర్సింహారావును తమ కళాశాలకు ఆహ్వానించగా, సమావేశానికి హాజరై, విద్యార్థులను తన వాగ్ధాటితో ఉత్తేజపరిచారన్నారు. ఆయన మాటలను స్ఫూర్తిగా తీసుకొని సాహితీ సేవకు తనవంతు కృషి చేశానని,విజ్ఞాన, విద్యా, హాస్యభరిత పుస్తకాలు 35 పుస్తకాలు రాశానని తెలిపారు.

తహసీల్దార్లకు పోస్టింగ్‌లు

జగిత్యాల: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వివిధ జిల్లాలకు చెందిన తహసీల్దార్లు జిల్లాకు బదిలీ కాగా వారికి కలెక్టర్ యాస్మిన్ బాషా పోస్టింగ్‌లు ఇచ్చారు. ఎండీ.జహీర్‌ను గొల్లపల్లికి తహసీల్దార్‌గా, విశ్వంబర్‌ను కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా, ఆర్.శ్రీనివాస్‌ను పెగడపల్లి తహసీల్దార్‌గా, రాజమణిని ఎండపల్లి తహసీల్దార్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సహస్ర లింగాల ఆలయంలో అన్నపూజ

జగిత్యాలరూరల్: మండలంలోని పొలాస సహస్ర లింగాల దేవాలయంలో సోమవారం అన్నపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు నిర్వహించిన పూజల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
జగిత్యాల: రాజమల్లేశ్ - 9392460005
ధర్మపురి: వెంకటేష్ - 8008019205
కోరుట్ల: సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899